


ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట : 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు : 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు : 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి : 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు : 99890 59755



పెనుమూరు మండలంలో దెబ్బతిన్న అడవిపల్లె రోడ్డు



వెదురుకుప్పం మండలంలోని అగ్గిచేనుపల్లె రోడ్డు దుస్థితి

గత వైసీపీ హయాంలో కనీస నిర్వహణ లేకపోవడంతో రోడ్లన్నీ ఛిద్రమైపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారుల మరమ్మతులు, నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే జిల్లాలోని రహదారుల అభివృద్ధి, మరమ్మతులకు రూ.222 కోట్లను కేటాయించి పనులు చేసింది. తాజాగా మరో రూ.20 కోట్లతో జిల్లాలో 21 రోడ్ల మరమ్మతులను చేపట్టనుంది.

- చిత్తూరు సిటీ, ఆంధ్రజ్యోతి

- రూ.20 కోట్లతో 60 కి.మీల రోడ్లకు మరమ్మతులు
- టెండర్లు పూర్తి.. త్వరలో పనులు ప్రారంభం

గ్రామీణ రహదారులకు మహార్దశ

పంచాయతీరాజ్ అధికారులు క్షేత్ర స్థాయిలో రోడ్లను పరిశీలించి అందించిన నివేదిక ఆధారంగా పనుల్ని మంజూరు చేశారు. ఇప్పటికే ఈ పనులకు సంబంధించిన టెండర్లు పూర్తవ్వగా, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి.

కుప్పానికి అత్యధికంగా రూ.8.63 కోట్లు

జిల్లాకు మంజూరైన రూ.20కోట్లలో సింహభాగం సీఎం సొంత నియోజకవర్గం కుప్పానికి కేటాయించారు. ఇక్కడి నాలుగు మండలాలకు ఏకంగా రూ.8.63 కోట్లు మంజూరయ్యాయి. ● కుప్పం వేపనపల్లె రోడ్డు నుంచి మటార్లపల్లె వరకు రూ.40లక్షలు. కుప్పం పచ్చూరు రోడ్డు నుంచి వసనాడు వయా తాళ్లచెరువు కొట్టాలు, ములకపల్లె వరకు రూ.1.20 కోట్లు, కుప్పం పచ్చూరు రోడ్డు నుంచి వసనాడు రోడ్డు వయా ముంకలదొడ్డి వరకు రూ.1.30 కోట్లు ● రామకుప్పం రోడ్డు నుంచి గొరివిమాకులపల్లె వరకు రూ.40 లక్షలు, గొరివిమాకులపల్లె నుంచి పెద్దబండారు వయా దేశినాయనపల్లె వరకు రూ.1.20 కోట్లు ● శాంతిపురం మండలంలో దండికుప్పం రోడ్డు నుంచి కదిరిముత్తనపల్లె వయా నల్లరాళ్లపల్లె వరకు రూ.45 లక్షలు, రాళ్లబూదుగూరు రోడ్డు నుంచి శివకురుబూరు వయా కొత్తపేట వరకు రూ.1.54 కోట్లు ● గుడుపల్లె మండలంలో కేపీ రోడ్డు నుంచి నలగాంపల్లె వరకు రూ.35 లక్షలు, టి.అగ్రహారం రోడ్డు నుంచి పెద్దకోటమాకనపల్లె వరకు రూ.36 లక్షలు, పొగురుపల్లె రోడ్డు నుంచి కర్ణాటక బోర్డర్ వయా కె.గొల్లపల్లె వరకు రూ.50 లక్షలు, కుప్పం - కేజీఎఫ్ రోడ్డు నుంచి చింతరపాళ్యం వయా పొగురుపల్లె వరకు రూ.53 లక్షలు మంజూరు చేశారు.

జీడీనెల్లూరుకు రూ.3.44 కోట్లు

పెనుమూరు మండలంలో అడవిపల్లె రోడ్డు వయా తూపల్లె వరకు రూ.56 లక్షలు. వెదురుకుప్పం మండలంలో తిరుపతి -కొత్తపల్లె మిట్ట రోడ్డు నుంచి కేపీపీ రోడ్డు వయా అగ్గిచేనుపల్లె హెచ్‌డబ్ల్యూ వరకు రూ.2.88 కోట్లు మంజూరయ్యాయి.

పూతలపట్టుకు రూ.3 కోట్లు

తవణంపల్లె మండలంలో గాజులపల్లె సరకల్లు రోడ్డు నుంచి ముచ్చుకాలువ వరకు రూ.60 లక్షలు. ఐరాల మండలంలో చిత్తూరు- ఐరాల నుంచి 45 కొత్తపల్లె, అడపగుండ్లపల్లె వరకు రూ.80 లక్షలు. బంగారుపాళ్యం మండలంలో ఎంసీబీ రోడ్డు నుంచి చంద్రశేఖరపురం వయా బోడబండ్ల వరకు రూ.1.60 కోట్లు మంజూరయ్యాయి.

చిత్తూరుకు రూ.3.20 కోట్లు

గుడిపాల మండలంలో ఎన్‌హెచ్4 నుంచి నరహరిపేట వయా సీకే పల్లె బసవాపల్లె వరకు రూ.1.20 కోట్లు. పెద్దపంజాణి మండలంలో కేసీ రోడ్డు నుంచి నగిరేపల్లె వరకు రూ.2 కోట్లు ● పలమనేరు నియోజకవర్గంలోని గంగవరం మండలం ఏబీటీ రోడ్డు నుంచి ఉయ్యాలమిట్ట వయా కురునిపల్లె వరకు రూ.70లక్షలు మంజూరయ్యాయి.

గజదాడులతో ఇంకెవరి ప్రాణాలూ పోకూడదు

- మృతుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్న గ్రామస్తులు
- డీఎఫ్‌వో హామీతో రామకృష్ణమరాజు మృతదేహం పీఎంకు తరలింపు



రామకృష్ణమరాజు మృతదేహం వద్ద డీఎఫ్‌వో భరణి

సోమల/పుంగనూరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): గజదాడులతో ఇంకెవరి ప్రాణాలు పోకుండా రక్షణ కల్పించి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని చిత్తూరు డీఎఫ్‌వో ఎస్.భరణిని పలువురు గ్రామస్తులు కోరారు. శనివారం రాత్రి సోమల మండలం ఆవులపల్లె పంచాయతీ కొత్తూరుకు చెందిన సి.శ్రీరామరాజు కుమారుడు సి.రామకృష్ణమరాజు(46)ను పొలం వద్ద 16 ఏనుగుల గుంపు దాడి చేసి.. తొక్కి చంపేసిన విషయం తెలిసిందే. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే రామకృష్ణమరాజును ఏనుగులు తొక్కి చంపాయని ఆరోపిస్తూ మృతదేహాన్ని శవపరీక్షకు తరలించకుండా గ్రామస్తులు ఆదివారం ఉదయం వరకు ఆందోళన కొనసాగించారు. విషయం తెలుసుకున్న డీఎఫ్‌వో భరణి.. ఫారెస్టు, పోలీసు, రెవెన్యూ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి గ్రామస్తులు, బాధిత కుటుంబీకులతో చర్చించారు. ఈసందర్భంగా రైతులు

- మిగతా 7వ పేజీలో -

రూ.10లక్షల ఆర్థికసాయం

రామకృష్ణమరాజు కుటుంబానికి ఆదివారం రాత్రి అటవీశాఖ తరపున రూ. 10 లక్షల చెక్కును టీడీపీ నాయకులు, అటవీశాఖ అధికారులు అందజేశారు. బాధితులను పుంగనూరు రేంజర్ శ్రీరాములు, టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పరామర్శించారు. ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ.. రామకృష్ణమరాజు మృతిపై పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. మంత్రి వెంటనే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్‌కు ఆదేశాలిచ్చారన్నారు. సింగిల్‌విండో ఛైర్మన్ శివశంకర్, మాజీ వైస్ ఎంపీపీ ఉమాపతి నాయుడు, వేణుగోపాల్ నాయుడు, రమేశ్‌నాయుడు, మహేంద్రబాబు, బాబూరావ్, అశ్రఫ్ అలీ, ప్రసాద్, సర్పంచు కోదండరాజు తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణమరాజు కుటుంబీకులకు చెక్కు అందజేస్తున్న టీడీపీ నాయకులు, అటవీ అధికారులు

CTBTA DATE 28-07-2025
TODAY'S LIVE BIRDS & CHICKEN PRICES
CHITTOOR TIRUPATI BROILER TRADERS ASSOCIATION
టుడే సప్లై రేట్ 127/- | డ్రెస్డ్ స్కిన్‌తో 234/-
రిటైల్ లైవ్ బర్డ్ 150/- | స్కిన్‌లెస్ 260/-

IN THE COURT OF I ADDITIONAL SENIOR CIVIL JUDGE BENGALURU RURAL DISTRICT AT BENGALURU
IA No
in
O.S. No. 999/2024

Between : 1) Sri M. MUNIVENKATAPPA, S/o Late Muniswamy, Aged about 65 years, **2) Sri M. MUNIKRISHNAPPA,** S/o Late Muniswamy, Aged about 62 years, **3) Sri M. NAGARAJU,** S/o Late Muniswamy, Aged about 59 years, **4) Sri M. MUNIRAJU,** S/o Late Muniswamy, Aged about 55 years, **5) Sri M. NARAYANASWAMY,** S/o Late Muniswamy, Aged about 52 years, **6) Sri M. RAMU,** S/o Late Muniswamy, Aged about 49 years, Sl No 1 to 6 are residing at No. 546, Near Sri Balamuri Ganesha Temple, Pattandur Agrahara, Whitefiled, BENGALURU-560 066. ...Plaintiffs

And : 1) Sri SANDEEP. M S/o Late Manjunath. H, Aged about 22 years, Residing at No. 60/3, Brindhavan Layout, Muthasandra Main Road, Near Elberthal Church, Varthur, BENGALURU -560 087. ...Defendant No. 2

2) Sri K. SIVA KUMAR REDDY, S/o Late Venkata Rama Reddy, Aged about 55 years, Residing at No. 383/3, 4th Cross, 36th Main, Near Central Silk Board, 1st Stage, BTM Layout, BENGALURU - 560 068. ...Defendant No. 4

3) Sri THUMMALA MADHAVA, S/o Sri Narasimham, Aged about 38 years, Residing at: 1-6-29, Mahadevapuram, Kandukur, Prakasam, ANDHRA PRADESH - 523 105. ...Defendant No. 6

4) Smt. ALLURU SYAMALA, W/o Sri Alluru Venkata Sesha Reddy, Aged about 55 years, Residing at No. 3/10/12, Nagiri Street, Devidi Line, Srikalahasti, Chittor, ANDHRA PRADESH - 517 644. ...Defendant No. 9

5) Smt. ALLURU SREE MEENA REDDY, D/o Sri Alluru Venkata Sesha Reddy, Aged about 33 years, Residing at: 3/10/12, Nagiri Street, Devidi Line, Srikalahasti, Chittor, ANDHRA PRADESH - 517 644. ...Defendant No. 11

6) Sri P. SANATH KUMAR REDDY, S/o Sri Kota Reddy, Aged about 78 years, Residing at: 68/61, Spurtank Road, Meyar Ramanathan Road, Cheput, Chennai, TAMIL NADU- 600 031. ...Defendant No. 12

7) Sri A.N. BALASUBRAMANIAM, S/o Sri A.K. Narasimhulu, Aged about 59 years, Residing at: Old No. 3/1, New No 9, 11th Avenue, Harrington Road, Shenoy Nagar S.O, Chennai, TAMIL NADU-600 030. ...Defendant No. 13

8) Sri KATAMREDDY DINESH REDDY, S/o Sri Sundararamireddy, Aged about 40 years, Residing at Chinnapadugupadu, Kovur, Nellore, ANDHRA PRADESH - 524 137. ...Defendant No. 14

9) Sri PALAGATI NISHANTH REDDY, S/o Sri Plagati Dasaradharami Reddy, Aged about 43 years, Resident of 1-2-23, Kokkupadu, Kota, Nellore, ANDHRA PRADESH - 524 411. ...Defendant No. 15

SUMMONS TO DEFENDANT No. 2, 4, 6, 9, 11 TO 15 UNDER V RULE 20 OF CODE OF CIVIL PROCEDURE, 1908 TO THE

Whereas, the Plaintiffs have instituted the above suit Declaration and permanent injunction in respect of schedule property mentioned below. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all the material questions relating to the suit or you shall be accompanied by some person able answer all such questions **on the 1st day of September 2025 at 11.00 A.M** to answer the suit, and further you are hereby directed to file written statement on the said date on your defence and produce documents if any in support of your defence, failing which the matter will heard and treated you as ex-parte.

SCHEDULE 'A' PROPERTY

All that piece and parcel of the Sy.No. 90/3, Old No. 21, measuring 0.14 guntas, situated at Pattandur Agrahara Village, Krishnarajapura Hobli, Bengaluru East Taluk, Bengaluru. East by : Munishamappa land, West by : Rangappa's land, North by : Venkatappa (Defendant No. 1) land, South by : Ramaiah's land.

SCHEDULE 'B' PROPERTY
(portion of the suit schedule A property)

Item No. 1 : All that piece and parcel of the alleged Site No. 6, measuring East to West 60 feet and North to South 40 feet and totally measuring 2400 square feet, carved out of property bearing Sy.No. 90/3, Old No. 21, situated at Pattandur Agrahara Village, Krishnarajapura Hobli, Bengaluru East Taluk Bengaluru. East by : Road, West by : Private Property, North by : Site No. 5, South by : Private Property.

Item No. 2 : All that piece and parcel of the alleged Site No. 5, measuring East to West 60 feet and North to South 33.5 feet and totally measuring 2010 square feet, carved out of property bearing Sy.No. 90/3, Old No. 21, situated at Pattandur Agrahara Village, Krishnarajapura Hobli, Bengaluru East Taluk Bengaluru. East by : Road, West by : Private Property, North by : alleged Site No. 4, South by : alleged Site No. 6.

Item No 3 : All that piece and parcel of the alleged Site No. 1, measuring East to West 30 feet and North to South 45 feet and totally measuring 1350 square feet, carved out of property bearing Sy.No. 90/3, Old No. 21, situated at Pattandur Agrahara Village, Krishnarajapura Hobli, Bengaluru East Taluk Bengaluru. East by : Road, West by : Private Property, North by : Road, South by : alleged Site No. 2.

Item No. 4 : All that piece and parcel of the alleged Site No. 2, measuring East to West 60 feet and North to South 34 feet and totally measuring 2040 square feet, carved out of property bearing Sy.No. 90/3, Old No. 21, situated at Pattandur Agrahara Village, Krishnarajapura Hobli, Bengaluru East Taluk Bengaluru. East by : Road, West by : Private Property, North by : alleged Site No. 1 and Private property, South by : alleged Site No. 3.


Item No 5 : All that piece and parcel of the alleged Site No. 4, measuring East to West 60 feet and North to South 33 feet and totally measuring 1980 square feet, carved out of property bearing Sy.No. 90/3, Old No. 21, situated at Pattandur Agrahara Village, Krishnarajapura Hobli, Bengaluru East Taluk Bengaluru. East by : Road, West by : Private Property, North by : alleged Site No. 3 and South by : alleged Site No. 5.

Given under my hand on this 22nd day of July 2025 at Bengaluru.

By order of the Court, CHIEF MINISTERIAL OFFICE, Senior Civil Judge Court, Bengaluru Rural Dist., Bengaluru.

Advocate for Plaintiffs : **H. MANJUNATH**
No. 1028/A, Ground Floor, 15th Main Road, Near Maruthi Circle, Hanumanthanagar, Bengaluru - 560 050. (M) 98863 12354

పుంగనూరులో కిలో టమోటా రూ.43



పుంగనూరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు రైతులు తీసుకొచ్చిన టమోటాకు రెక్కలొచ్చాయి. ఆదివారం ఒక్కసారిగా కిలో టమోటా రూ.43.40 పలికింది. ఇటీవల కాలంలో వర్షాలు, తెగుళ్లతో టమోటా రైతులు భారీగా నష్టపోయారు. కొద్ది రోజులుగా టమోటా ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈక్రమంలో స్థానిక యార్డులో రైతులు విక్రయాలకు తెచ్చిన మొదటి రకం టమోటా కిలో రూ.43.40, రెండో రకం కిలో రూ.42, మూడో రకం కిలో రూ.39 చొప్పన వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌కు వచ్చిన 257.56 మెట్రిక్ టన్నుల టమోటాను డిమాండు ఉన్న నగరాలకు వ్యాపారులు తరలించారు. శనివారం కిలో టమోటా రూ.36.70, రూ.33.40, రూ. 30 చొప్పున ధర పలకగా ఆదివారం ధరలు పెరగడంతో రైతుల్లో ఆనందం కనిపించింది.

రాష్ట్ర కమిటీల్లో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులకు స్థానం

చిత్తూరు కలెక్టరేట్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర శాసన మండలికి, శాసన సభకు సంయుక్త కమిటీలను శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి ఛైర్మన్ మోషేన్ రాజ్ నియమించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన వ్యవహారాలను ఈ కమిటీలు పర్యవేక్షించనున్నాయి. కమిటీలో ఛైర్మన్‌తోపాటు 10-12 మందిని సభ్యులుగా నియమించారు. విశేష అధికారాల కమిటీలో సభ్యుడిగా ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్, సంయుక్త కమిటీలో భాగంగా ఉభయసభల మౌలిక సదుపాయాల కమిటీ సభ్యుడిగా ఎన్.అమర్‌నాథ రెడ్డి, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ సభ్యులుగా ఆరణి శ్రీనివాసులు, పులివర్తి వెంకటమణిప్రసాద్ (నాని), గిరిజన సంక్షేమ కమిటీలో సభ్యులుగా కోనేటి ఆదిమూలం, కె.మురళీమోహన్, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీలో సభ్యులుగా షాజహాన్ బాషా, బొజ్జల సుధీర్‌రెడ్డి, అనుగత చట్టనిర్మాణ కమిటీ సభ్యులుగా గాలి భానుప్రకాష్, నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి నియమితులయ్యారు.

ఎస్‌ఐ, సీఐపై వ్యక్తిగత దూషణలా..?

- వైసీపీ చిత్తూరు ఇన్‌చార్జి విజయానందరెడ్డి తీరు దురదృష్టకరం
- ఉమ్మడి చిత్తూరు జిల్లా పోలీసు సంక్షేమ సంఘం



మీడియాతో మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్ తదితరులు

చిత్తూరు అర్బన్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు రెండో పట్టణ ఎస్‌ఐ రమేష్‌బాబు, సీఐ నెట్టికంఠయ్యపై వైసీపీ చిత్తూరు ఇన్‌చార్జి విజయానందరెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకరమని ఉమ్మడి చిత్తూరు జిల్లా పోలీసు సంక్షేమ సంఘం నేతలు అన్నారు. ఆదివారం స్థానిక పోలీసు అతిథి గృహంలోని కాన్ఫరెన్స్ హాలులో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. చిత్తూరు నగరంలో ఇటీవల రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణనేపథ్యంలో పరిస్థితిని అదుపులోకి తేవడానికి ఎస్‌ఐ, సీఐలు న్యాయబద్ధంగా పనిచేశారని చెప్పారు. అయితే విజయానందరెడ్డి మాత్రం పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారని వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. ఉద్రిక్త పరిస్థితుల్లోనూ రాజకీయాలకు అతీతంగా పనిచేసిన పోలీసు అధికారులపై వ్యక్తిగత దూషణలకు దిగడం, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం తగదన్నారు. ఈ వ్యాఖ్యలు న్యాయ పరిరక్షణ విధానాన్ని నిర్వీర్యం చేసే ప్రమాదచర్యగా భావిస్తున్నామన్నారు. ఘర్షణ సమయంలో విద్యుత్ సరఫరాను ఆపేశారని చెప్పారని, అయితే విద్యుత్ సరఫరాకు అంతరాయమే లేదని ఆ శాఖ అధికారులే చెప్పారన్నారు. రాజకీయ నేతలు ఏదైనా ప్రకటన చేసే ముందు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని, తప్పులు చేసిన వారిని వెనకేసుకొస్తూ చట్టానికి లోబడి పనిచేస్తున్న పోలీసు అధికారులపై అభాండాలు వేయడాన్ని మానుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు గట్టిచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘ కోశాధికారి ఎం.పరంధామనాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఖాదర్‌బాషా, ఈసీ మెంబరు శరవణ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'పీజీఆర్‌ఎస్'

చిత్తూరు అర్బన్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్‌ఎస్) కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి అర్జీలను తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధికారులందరూ విధిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. డివిజన్, మండల స్థాయిల్లోనూ అధికారులు పీజీఆర్‌ఎస్ నిర్వహించాలని సూచించారు. ● జిల్లా పోలీసు కార్యాలయంలోనూ సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పీజీఆర్‌ఎస్ కార్యక్రమం జరుగుతుందని ఎస్పీ మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. బాధిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అతివేగమే ప్రమాదాలకు కారణం: ఎస్పీ

- స్లో మోటర్ సైకిల్ రేస్ విజేతలకు బహుమతుల ప్రదానం

చిత్తూరు అర్బన్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): అతివేగంగా వాహనాలను నడపటమే ప్రమాదాలకు కారణమని ఎస్పీ మణికంఠ చెప్పారు. ఆదివారం సాయుధ పోలీసు దళ కార్యాలయంలో స్లో మోటరు సైకిల్ రేస్ పోటీలను ప్రారంభించిన ఆయన ప్రసంగించారు. దేశంలో ప్రతి ఏడాది 1.60 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, 4 లక్షల మందికిపైగా గాయాలపాలవుతున్నారని చెప్పారు. ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం, వేగంగా వాహనాలను నడపటమే ఇందుకు కారణమన్నారు. ప్రతి ఒక్కరూ సమయానుసారంగా ప్రయాణాలు చేస్తే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. పోటీల్లో పది మంది మహిళలు, 90 మంది పురుషులు పాల్గొన్నారు. వీరిలో ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. వరుసగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను యాదమరి మండలం వరదరాజులపల్లెకు చెందిన ఎల్‌ఐసీ ఏజెంట్ అరుణ్ కుమార్, ఏఆర్ పీసీ యోగవేంద్రన్, సీనియర్ ప్రొఫెసర్ పవన్ కుమార్ గెలుచుకున్నారు. వీరికి రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలను విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తితో కలిసి ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సాయినాథ్, చిన్నికృష్ణ, మహబూబ్‌బాషా, ట్రాఫిక్ సీఐ నిత్యబాబు, సీఐలు మహేశ్వర, నెట్టికంఠయ్య తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో ఎస్పీ మణికంఠ, విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి

పెట్టుబడులకు స్వర్గధామంగా స్వర్ణాంధ్ర

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్



చిత్తూరు సిటీ, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పాలనలో పెట్టుబడులకు స్వర్గధామంగా స్వర్ణాంధ్ర మారిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను ముడుపుల కోసం వేధించారని ఆరోపించారు. లొంగనివారిని తరిమేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, సమర్థత, నాయకత్వంపైన ఉన్న విశ్వసనీయత, మంత్రి నారా లోకేశ్ చొరవ, శ్రద్ధ, పట్టుదల, పనితీరుతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారన్నారు. మరోవైపు రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి రానీయకుండా వైసీపీ నేతలు అనేక కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు.

మరో ప్రయోగానికి షార్ సిద్ధం

ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత: ఎస్టీయూ

ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శిగా రమేష్

- వివరాలు 7లో -

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం



విజేంద్ర (ఫైల్‌ఫొటో)

నగరి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతప్పనాయుడు కండ్రిగ మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పి.విజేంద్ర(62) అనే గీత కార్మికుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం సాయంత్రం అనంతప్పనాయుడు కండ్రిగ నుంచి సైకిల్‌పై బుగ్గ దేవాలయానికి వెళుతుండగా ఎదురుగా వచ్చిన ఇటుకల ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విజేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఏనుగుల దాడుల్లో పంటల ధ్వంసం



ముసలిమడుగు గ్రామ సమీపంలో ఏనుగులు విరిచేసిన మామిడి చెట్టు

పలమనేరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): పలమనేరు మండలం ముసలిమడుగు గ్రామ పొలిమేరల్లోని శనివారం రాత్రి ఏనుగులు దాడులు చేయడంతో పంటలు ధ్వంసమయ్యాయి. ముసలిమడుగు గ్రామంలోని రైతు చంద్రశేఖర్ నాయుడుకు చెందిన పలు మామిడి చెట్లను విరిచేశాయి. కాయలను నేల రాల్చి తిన్నాయి. అరటి పంటలపై దాడి చేసి ధ్వంసం చేశాయి. పొలంలోనే కాపురమున్న చంద్రశేఖర్ నాయుడు అర్ధరాత్రి ఏనుగుల ఘీంకారాలకు భయపడి ఇంట్లోనే భయపడుతూ గడిపాడు. అనంతరం చంద్రవేణమ్మ, వెంకటేశులు అనే రైతులకు చెందిన మామిడి చెట్లను ధ్వంసం చేశాయి. తోటల్లో అమర్చిన సీసీ కెమెరాలను సైతం నాశనం చేశాయి. ఆదివారం ఉదయం జరిగిన నష్టాన్ని గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఏనుగుల దాడులను ఇకనైనా అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత: ఎస్టీయూ



సమావేశంలో ప్రసంగిస్తున్న గంటా మోహన్

చిత్తూరు సెంట్రల్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంటా మోహన్ అన్నారు. ఆదివారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంటా మోహన్ మాట్లాడుతూ లేదంటూనే ఉపాధ్యాయులపై బోధనేతర భారం పెంచుతున్నారన్నారు. కరువు భత్యం బకాయిలు విడుదల చేయాలని, వేతన సవరణకు కమిటీ ఛైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రంలో తెలుగు మాధ్యమం ఖచ్చితంగా ఉండాలన్నారు. జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ మాట్లాడుతూ వివిధ రకాల యాప్‌లు, ప్రొఫార్మాల పేరుతో వివరాలు అప్‌లోడ్ చేయడంతో బోధనా సమయం తగ్గిపోతుందన్నారు. డీఎస్సీ 2003 టీచర్లకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి బోడే మోహన్‌యాదవ్ మాట్లాడుతూ సర్దుబాట్లు, బదిలీల కారణంగా స్థానచలనం పొందిన టీచర్లకు వెంటనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని కోరారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని, ఉద్యమ కార్యాచరణ చేపట్టే పరిస్థితులు రాకుండా చూసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం నేతలు దేవరాజులురెడ్డి, చిట్టిబాబు, సుబ్రమణ్యం, లక్ష్మీపతి, మునిరాజు, ఆనందయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శిగా రమేష్



సభ్యులకు వివరాలు తెలియజేస్తున్న రాఘవులు

చిత్తూరు అర్బన్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శిగా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. అబ్జర్వర్‌గా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. జిల్లా కార్యదర్శిగా ఉన్న రఘు బదిలీపై ఇతర జిల్లాకు వెళ్లారు. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న కార్యదర్శి పోస్టుకు ఆదివారం ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా 14 తాలూకాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరై ఏకగ్రీవంగా రమేష్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా మహిళా విభాగానికి పూమాలను ఎన్నుకున్నారు. నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పెంచలయ్య, ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీరాఘవులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కుప్పం నుంచి భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

- రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అశోక్‌బాబు



కరపత్రాలను ప్రదర్శిస్తున్న దళిత సంఘాల నేతలు

చిత్తూరు సిటీ, జూలై 27 (ఆంధ్రజ్యోతి): కుప్పం నుంచి భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభించనున్నట్లు రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అశోక్ బాబు చెప్పారు. ఆదివారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా.. ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా, పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ పెంచాలన్నారు. ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆగస్టు 3న కుప్పం నుంచి 'రాజ్యాంగ పరిరక్షణ యాత్ర' ప్రారంభించనున్నామని చెప్పారు. ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు దాసరి చెన్నకేశవ, కృష్ణయ్య, పార్థసారథి, వెంకటగిరి, దాము, ఉదయ్‌కుమార్, సీజీ దాసు, బాలు, రమణ, ధనుంజయరావు, బుల్లెట్ బాబు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకుడికి కేఎన్ జయమ్మ స్ఫూర్తి పురస్కారం

పలమనేరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకుడు డాక్టర్ కె.శ్రీనివాస్‌కు కేఎన్ జయమ్మ స్ఫూర్తి పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు రచయిత పలమనేరు బాలాజి పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలకుపైగా శ్రీనివాస్ రాసిన కథనాలు, సంపాదకీయాలు, చేసిన ఇంటర్వ్యూలు, సమకాలీన ప్రపంచ చరిత్రను కొత్తకోణంలో చూపిస్తాయన్నారు. తెల్లారని తెలంగాణ, బుల్డోజర్ సందర్భాలు, శ్రీనివాస్ సంపాదకీయాలు, తెలంగాణలో సాహిత్య వికాసం, జూన్2, అనేక సందర్భాలు, కొత్తవంతెన, సంభాషణ, ఇలా తెలుగు ప్రపంచానికి అవసరమైన అన్ని సందర్భాల్లో విలువైన ఎన్నో పుస్తకాలను ఆయన వెలువరించారన్నారు. స్థానిక లయన్స్‌క్లబ్‌లో ఆగస్టు 8వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే సాహిత్య కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని శ్రీనివాస్‌కు ప్రదానం చేయనున్నట్లు బాలాజి వివరించారు. జ్ఞాపికతో పాటు రూ.25వేలను కూడా అందజేయడం జరుగుతుందన్నారు.

శ్రీవారి సేవలో సీఎస్

తిరుమల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): తిరుమలేశుడిని ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దర్శించుకున్నారు. రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు, డైరీ, క్యాలెండర్, శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి ఈవో, అదనపు ఈవో వివరించారు. తిరుమలలోని ఛైర్మన్ కార్యాలయానికి వెళ్లిన విజయానంద్ బీఆర్ నాయుడితో వివిధ అంశాలపై చర్చించారు.



గజదాడులతో ఇంకెవరి ప్రాణాలూ పోకూడదు

(5వ పేజీ తరువాయి)

ఆమెతో మాట్లాడుతూ.. పదేళ్లుగా ఏనుగుల గుంపుతో పంటలు నష్టంతోపాటు రైతులు, పశువుల కాపర్లు ప్రాణాలు కోల్పోతున్నారని, తమకు ఏనుగుల బెడద ఎప్పుడు తీరుతుందని ప్రశ్నించారు. మూడ్రోజులుగా రాంపల్లె బీట్, కొత్తూరు, పత్రపల్లె ప్రాంతంలో 16 ఏనుగుల గుంపు తిష్ఠ వేసి రైతులను ఇబ్బందులు పెడుతున్నట్లు స్థానికులు వివరించారు. ఏనుగుల దాడులతో టమోటా, మామిడి, వరి పంటలు కోల్పోతున్నామని రైతులు వాపోయారు. ప్రభుత్వం అందించే నష్ట పరిహారం తక్కువన్నారు. ఇకనైనా ఏనుగుల బారి నుంచి రక్షణ కల్పిస్తూ.. అటవీ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఇక రామకృష్ణమరాజు కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని, భార్య రాధిక, కుమార్తెలు గాయిత్రీ, నిఖిత, కుమారుడు గణేశ్ దిక్కులేని వారయ్యారన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పీ-4 పథకం ద్వారా మృతుడి కుటుబాన్ని అన్నిరకాలుగా ఆదుకోవాలని విన్నవించారు. కుటుంబీకులు, గ్రామస్థుల చెప్పిన విషయాలను కలెక్టర్, అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని డీఎఫ్‌వో హామీ ఇవ్వడంతో రామకృష్ణమరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం (పీఎం)కు తీసుకెళ్లడానికి అంగీకరించారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో మృతదేహాన్ని పోలీసులు పుంగనూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. పీఎం అయ్యాక రామకృష్ణమరాజు అంత్యక్రియలు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో జరిగాయి.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎఫ్‌వో



సంఘటన స్థలంలో రైతులతో మాట్లాడుతున్న డీఎఫ్‌వో భరణి

రామకృష్ణమరాజు మృతి చెందిన స్థలానికి డీఎఫ్‌వో భరణి వెళ్లి పరిశీలించారు. ఏనుగులు దాడులు చేస్తున్న తీరు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. రైతులతోనూ మాట్లాడారు. ఏనుగుల గుంపు సంచరించే అటవీ ప్రాంతాలను పరిశీలించారు. క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గ్రామాల్లో ఫారెస్టు అధికారులు, సిబ్బంది ఫోన్ నెంబర్లు బ్యానర్లు ఏర్పాటు చేస్తామని, ఏనుగులు తరిమేందుకు ఫారెస్టు సిబ్బందిలేకుండా ఎవరూ వెళ్లరాదని హెచ్చరించారు. ఏనుగుల గుంపును తరలించేందుకు శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు తీసుకురావడం, ఏనుగులు రాకుండా భయపడేందుకు లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆమెవెంట పలమనేరు సబ్ డీఎఫ్‌వో వేణుగోపాల్, పుంగనూరు రేంజర్ శ్రీరాములు, ఎఫ్ఎస్‌వో ఇంద్రాణి, ఎస్ఐ శివశంకర అటవీ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటలపై కొనసాగిన గజదాడులు

సోమల మండలం ఆవులపల్లె పంచాయతీలో శనివారం రాత్రి పంటలపై గజదాడులు కొనసాగాయి. కొబ్బరి, వరి, మామిడి తోటల్లో తిరగాడి పంటలకు అపార నష్టం వాటిల్లింది. నెల రోజులుగా పులిచెర్ల మండలం వైపు వెళ్లిన ఏనుగులు మళ్లీ మండలంలో ప్రవేశించడంతో దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. రాంపల్లె బీట్, ఇర్లపల్లె సమీపంలో సంచరించడంతో అటవీ అధికారులు రైతులకు సూచనలు చేశారు. సాయంత్రం వేళ పొలాల వైపు రైతులు వెళ్లరాదని, అప్రమత్తంగా ఉండాలన్నారు.

బీట్ ఆఫీసర్‌పై మండిపడ్డ కొత్తూరు గ్రామస్తులు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చెక్కును అందజేయడానికి అటవీ అధికారులు కొత్తూరు గ్రామానికి వచ్చిన సందర్భంలో స్థానికంగా విధులు నిర్వహిస్తున్న బీట్ ఆఫీసర్ షాజహాన్ తీరుపై స్థానికులు మండిపడ్డారు. బీట్ ఆఫీసర్ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెదురును అక్రమ రవాణాకు సహకరిస్తూ.. మామూళ్లు తీసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహిస్తున్నాడని ఆరోపించారు. వెంటనే ఆయన్ను బదిలీ చేయాలని పుంగనూరు రేంజి ఆఫీసర్ శ్రీరాములుకు ఫిర్యాదు చేశారు. అలాగే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

మహనీయుడు ఎన్టీఆర్

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి
- ఒరూరుపేటలో 'అన్న' విగ్రహావిష్కరణ



ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యే భానుప్రకాష్, గంధమనేని రాజేష్, టీడీపీ నాయకులు

నింద్ర, జూలై 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలకు చాటి చెప్పిన మహనీయుడు, టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు, స్వర్గీయ గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ కోరిక మేరకు ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా తనయుడు రాజేష్, నింద్ర మండలంలోని ఒరూరుపేటలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆదివారం ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, టీడీపీ నాయకులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి ప్రసంగించారు. పేదవాడికి కిలో రెండు రూపాయల బియ్యం అందించిన ఘనత అన్న ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు.

వైసీపీ వారికి తెలిసింది స్కామ్‌లే..!

వైసీపీ వారికి స్కామ్‌లు తప్ప సంక్షేమం అంటే ఎలా తెలుస్తుందని రామ్‌ప్రసాద్‌రెడ్డి ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో 'ఆడుదాం ఆంధ్ర'లోనే కాదు అనేక సంక్షేమ పథకాల్లోనూ స్కామ్‌లు చేశారని విమర్శించారు. స్కామ్‌లు చేసిన ప్రతి ఒక్కరి పేరు బయటకు చెప్పాలని ఉంది కానీ.. దీనిపై అసెంబ్లీ కమిటీ వేశామని వారిచ్చే రిపోర్టు 10, 15 రోజుల్లో బయటకు వస్తుందన్నారు. ఎవరైతే దోషులుగా ఉంటారో వారికి శిక్ష తప్పదన్నారు. ఇది రాజకీయ కక్ష కాదని.. చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. రమేష్ చంద్రప్రసాద్ తనయుడు గంధమనేని రాజేష్ మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ ప్రధానమంత్రి స్థాయికి పోటీ పడటం తెలుగుజాతికి గర్వకారణమని అన్నారు. అంతకుముందు రమేష్ చంద్రప్రసాద్ చిత్రపటం వద్ద నాయకులు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, శాప్ ఛైర్మన్ రవినాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మునికృష్ణ, పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు దశరథవాసు, రవినాయుడు, వెంకటేశ్వరనాయుడు, గంగాధర్‌నాయుడు, గాలి రమేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి అన్నదానానికి రూ.2 లక్షల విరాళం



అన్నదానానికి డీడీని విరాళంగా అందిస్తున్న దాత

ఐరాల(కాణిపాకం), జూలై 27 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఆదివారం తిరుపతికి చెందిన కృష్ణమోహన్, పార్థసారథి నాయుడు డీడీ రూపంలో రూ.2,01,116, అలాగే గో సంరక్షణట్రస్టుకు బెంగళూరుకు చెందిన పుష్పలత, శివప్రసాద్‌లు రూ.1,00,016 విరాళంగా అందించారు. విరాళ దాతలను సూపరింటెండెంట్ వాసు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి, స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు పాల్గొన్నారు.

భక్తులతో కలిసి..

- వెంకయ్య నాయుడు అన్నప్రసాదాల స్వీకరణ



తిరుమల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి దర్శనార్థం తిరుమల చేరుకున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికి క్యాప్రి అతిథి గృహం వద్ద టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి అనంతరం వెంకయ్య నాయుడు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనానికి వెళ్లి భక్తుల మధ్య కూర్చుని అన్నప్రసాదాలు స్వీకరించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నప్రసాదాల వితరణ గురించి వెంకయ్యనాయుడికి వివరించారు. అనంతరం శ్రీవారిసేవకులతో పాటు అన్నప్రసాదాలు స్వీకరించేందుకు వచ్చిన భక్తులతోనూ వెంకయ్య నాయుడు ముచ్చటించారు. అన్నప్రసాదాలపై తన అభిప్రాయాన్ని కామెంట్ పుస్తకంలో రాశారు.

భక్తులతో కిక్కిరిసిన బోయకొండ





అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు - గంగమ్మ

చౌడేపల్లె, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ ఆదివారం భక్తుల గంగమ్మ తల్లి నామస్మరణతో మార్మోగింది. వేకువజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అభిషేకాల అనంతరం స్వర్ణాభరణాలు, పూలతో అలంకరించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొన్నారు. భక్తులకు ఏర్పాట్లను ఆలయ ఈవో ఏకాంబరం పర్యవేక్షించారు.

మరో ప్రయోగానికి షార్ సిద్ధం

మరో ప్రయోగానికి షార్‌లోని రెండో ప్రయోగ వేదిక సిద్ధమైంది. ఇస్రో-నాసా సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ-ఎఫ్ 16 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపేందుకు శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేశారు. పీఎస్ఎల్వీ రాకెట్‌ను నాలుగు దశల్లో ప్రయోగిస్తే.. దీనిని మూడు దశల్లోనే ప్రయోగిస్తారు. వ్యాబ్‌లో రాకెట్ మూడు దశల అనుసంధానం పూర్తిచేసి రాకెట్ శిఖర భాగాన ఉపగ్రహాన్ని అమర్చారు. ప్రయోగ వేదిక పైఉన్న రాకెట్‌కు లెవల్-1, లెవల్-2 తనిఖీలు పూర్తిచేసి ప్రీ కౌంట్‌డౌన్ నిర్వహించి రిహార్సల్‌ను విజయవంతంగా నిర్వహించారు. రాకెట్ దశల వారీగా అనుసంధానించే చిత్రాల దృశ్యాలను ఇస్రో ఆదివారం విడుదల చేసింది.

రాకెట్: జీఎస్ఎల్వీ-ఎఫ్ 16
పొడవు: 50.9 మీటర్లు
ఉపగ్రహం: నిసార్
బరువు: 2,392 కిలోలు
ప్రయోగ సమయంలో రాకెట్ బరువు: 420.7 టన్నులు
రాకెట్ ఎగిరేది: 30వ తేది సాయంత్రం 5.40 గంటలకు

ప్రయోగ దశలిలా.

మొదటి దశ: రాకెట్ మొదటి దశ నాలుగు స్ట్రాపాన్ ద్రవ ఇంధన బూస్టర్ల సాయంతో ప్రారంభమవుతుంది. ఒక్కో స్ట్రాపాన్ బూస్టర్‌లో 42.675 టన్నుల ద్రవ ఇంధనం నింపుతారు. కోర్ అలోన్ దశలో 138.1 ఘన ఇంధనంతో మొదటి దశను ఘన, ద్రవ ఇంధనాల మిళితంతో 151.2 సెకన్లలో పూర్తి చేస్తారు. కోర్ అలోన్ దశతో కలిపి 308.5 టన్నుల ద్రవ, ఘన ఇంధనంతో కలగలిపి మొదటి దశ పూర్తవుతుంది.

రెండో దశ: 42.15 టన్నుల ద్రవ ఇంధన సాయంతో రెండో దశను 289.56 సెకన్లలో పూర్తి చేస్తారు.

మూడో దశ (క్రయోజనిక్ దశ): ఈ దశ అత్యంత కీలకం. క్రయోదశలో 14.96 టన్నుల క్రయోజనిక్ ఇంధనం సాయంతో 1106.60 సెకన్లకు మూడో దశను కటాఫ్ చేస్తారు.

ఆ తరువాత జీఎస్ఎల్వీ- ఎఫ్ 16 ఉపగ్రహ వాహక నౌక ద్వారా నిసార్ ఉపగ్రహాన్ని 1115.60 సెకన్లకు (18.59 నిమిషాలు) భూమికి 745 కిలోమీటర్ల ఎత్తులో.. 98.6 డిగ్రీల ఏటవాలులో సూర్య సమకాలిక కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. అక్కడ్నుంచి ఉపగ్రహాన్ని బెంగళూరులోని హసన్‌లో ఉన్న మాస్టర్ కంట్రోల్ సెంటర్ వారు తమ అధీనంలోకి తీసుకుని నియంత్రిస్తారు.

- సూళ్లూరు పేట, ఆంధ్రజ్యోతి



ప్రయోగ వేదిక పై జీఎస్ఎల్వీ-ఎఫ్ 16 రాకెట్



ఉష్ణ కవచం ఏర్పాటు దశలో..



రాకెట్‌లోని మొదటి దశ, రెండో దశ



మూడో దశ, మూడు దశల అనుసంధానంతో జీఎస్ఎల్వీ-ఎఫ్ 16 రాకెట్

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, MOHAMMED FARHAAN SYED (Old Name), S/o Syed Jalal Ahmed R/o 11-45, Opp Vetarnary Hospital, MBT Road, Palamaner Town & Mandal, Chittoor Dist, A.P. PIN-517408,. Hence forth my name has been changed to SYED MOHAMMED FARHAAN (New Name).

AJT - 1482

CHANGE OF NAME

I, JALAL AHMED SYED (Old Name), S/o Syed Mohammed Sanaullah R/o 11-45, Upstais, Opp Vetarnary Hospital, MBT Road, Palamaner Town & Mandal, Chittoor Dist, A.P. PIN517408,. Hence forth my name has been changed to SYED JALAL AHMED (New Name)

AJT - 1484

CHANGE OF NAME

I, ABDUL SUBAN (Old Name), S/o Abdul Basheer R/o 25- 366/2, Kakathopu, Palamaner Town & Mandal, Chittoor Dist, A.P. PIN517408,. Hence forth my name has been changed to SHAIK ABDUL SUBAN (New Name).

AJT - 1481

CHANGE OF NAME

I, SHAIK SHAMABEGAM (Old Name), W/o Late: Shaik Mahaboob R/o 10-248, Drivers Colony, Gangavaram Mandal, Chittoor Dist, A.P. PIN517408,. Hence forth my name has been changed to SHAIK SHAMA BEGUM (New Name).

AJT - 1485

CHANGE OF NAME

I, MAHASAMUNDRAM HARSHAPRIYA (Old Name), W/o Chenchula Kiran R/o 5-102/A, Chinnagandla Street, Newpet, Palamaner Town & Mandal, Chittoor Dist, A.P. PIN517408,. Hence forth my name has been changed to MAHA-SAMUDRAM HARSHAPRIYA (New Name).

AJT - 1483

TOLET

Two Bed Room Flat With Car parking Facility Available. Adress : 19-9-61, Old Tiruchanoor Road, OPP Electrical DE Office, Jayalakshmi Colony, Tirupati Rent 9000/- Negotiable, Cont.: 9618906228

AJT - 1480

WANTED

ప్రముఖ ఏజెన్సీ నందు కలెక్షన్ జాబ్ వేకెన్సీస్ కలదు. డిఆర్ఏ ఉన్నవారికి ప్రాధాన్యత, జాబ్ వేకెన్సీ లొకేషన్: తిరుపతి, మదనపల్లి, పీలేరు, పలమనేరు. సంప్ర:96767 83441, 73302 99580

AJT -1462

VOCATIONAL COURSES

తిరుపతిలో Dr.VBR ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 10th పాస్ అయిన వాళ్ళకి ఒకేషనల్ కోర్సులు ANM/MPHW-F (నర్సింగ్)/ MLT/ వెటర్నరీ/డైరీ సైన్స్/ అగ్రికల్చర్ సీట్లు Inter BPC తో కలవు. & ఇంటర్ పాస్ అయిన వాళ్ళకి BSc(నర్సింగ్), BPT, BSc MLT, GNM, డిప్లొమా పారామెడికల్ కోర్సులు కూడా కలవు. సంప్ర: 81250 40004

AJT -1479

WANTED

Wanted Female Maths, Hindi and PET for Primary and Higher section. Fluency in English is must. Security guards - 2, Contact in person with yur resume. Bhuvaneshwari Vidyanikethan, Tiruchanoor. Cell : 99663 71716.

AJT-1473

FLAT FOR SALE

Tiruchanoor. Tudu approved New 2BHK appartment, 1015sq.ft, East face 4th flour with all amenities in very prime location Flat for sale near Mullapudi petrol bunk Rs.32 Lakhs (Negotiable). Cont. 98664 79268, 99801 46168

AJT -1477

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 237925

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన



కుప్పం డిపో ఎదుట నిరసన తెలుపుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

కుప్పం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): విజయవాడ గవర్నర్ పేట్-1 పాత బస్టాండు స్థలాలను, షాపింగ్ మాల్‌లను ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వం అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్‌ఎంయూఏ ఆధ్వర్యంలో కుప్పం ఆర్టీసీ ఉద్యోగుల నిరసన ఆదివారం కొనసాగింది. స్థానిక డిపో ఎదుట ఆర్టీసీ ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎంయూఏ కడప జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రహంతుల్లా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, డిపో అధ్యక్షుడు ఎస్.మునస్వామి, టి.వెంకటయ్య, ఏడీసీ డిపో కార్యదర్శి ఈ.జయపాల్, సంయుక్త కార్యదర్శి జి.మునెప్ప, నాయకులు దిలీప్ కుమార్, విజయశంకర్, మొగిలీశ్వరయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కుప్పం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): కుప్పంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు బ్రెయిన్స్ అండ్ అల్టియస్ ఆస్పత్రి వారిచే గుండె, న్యూరో, ఈఎన్‌టీ ఆరోగ్య సమస్యలకు సంబంధించి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఇందులో 200 మందికి పైగా స్థానికులు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 25 మందిని ఉచిత గుండె, న్యూరో శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేసినట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్టీ ఆస్పత్రి అధినేత డాక్టర్ బీఆర్.సురేశ్‌బాబు, లయన్స్ క్లబ్ సలహాదారు మహేశ్, డాక్టర్ హరికిరణ్, డాక్టర్ నితిన్, సెల్వం, సెంథిల్ కుమార్, శివప్రసాద్, చరణ్, ప్రసాద్, కృష్ణమూర్తి, వరదరాజులు, రాజ్‌కుమార్, పురుషోత్తం, మణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుస్తులు బుగ్గిపాలు



కాలిపోయిన టేబుల్, దుస్తులు

రామకుప్పం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం పట్టణ శివార్లలోని ఓ ఇంట్లో విద్యుదాఘాతంతో రూ.1.50 లక్షల విలువైన వస్తువులు, దుస్తులు బుగ్గిపాలయ్యాయి. బాధితుల కథనం మేరకు.. రామకుప్పం మండలం ముద్దనపల్లెకు చెందిన టీడీపీ వార్డు సభ్యురాలు సావిత్రమ్మ దంపతులు రామకుప్పం ఎగువమసీదు వీధిలో ఇస్త్రీ దుకాణం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. యథాప్రకారం శనివారం దుకాణంలో దుస్తులు ఇస్త్రీ చేసి కొందరికి ఇచ్చేశారు. సాయంత్రం అయ్యాక ఇంకా ఉన్న సుమారు 38 కుటుంబాలకు చెందిన దుస్తులు, విలువైన పట్టుచీరలను పట్టణ శివార్లలో తాము అద్దెకు ఉంటున్న ఇంట్లో ఉంచి ఆదివారం ఉదయం వాటిని ఇస్త్రీ చేయాలని వారు నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత వారు స్వగ్రామమైన ముద్దనపల్లెకు వెళ్లారు. ఆదివారం రామకుప్పంలోని ఇంటి తలుపులు తెరిచి చూడగా ఇంట్లోని దుస్తులు, ఇస్త్రీపెట్టె, టేబుళ్లు కాలిపోయి ఉండటం కన్పించింది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తోనే అగ్నిప్రమాదం జరిగిందని గుర్తించారు. ప్రమాదంలో సుమారు రూ.1.50 లక్షలు విలువైన దుస్తులు, వస్తువులు కాలిపోయాయని సావిత్రమ్మ దంపతులు వాపోయారు. ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

బాలమురుగన్ ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళాల మొత్తాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేస్తున్న నేతలు

రామకుప్పం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం బల్ల పంచాయతీ పాలరేవుగడ్డలో ఉన్న బాలమురుగన్ ఆలయ అభివృద్ధికి తెలుగు యువత మండలాధ్యక్షుడు విశ్వనాథ్, పీఏసీఎస్ చైర్మన్ మహ్మద్‌రఫీలు రూ.25 వేల చొప్పున విరాళాలు అందించారు. ఆదివారం ఆలయాన్ని సందర్శించిన వారిద్దరూ విరాళాల మొత్తాన్ని ఆలయ నిర్వాహకులైన టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్ర నారాయణాచారిలకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి జయశంకర్, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు గిరిదాసు, నేతలు కృష్ణప్ప, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల రక్షణ కోరిన కుప్పం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

కుప్పం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సాటి వకీలు నుంచి తనకు ప్రాణహాని ఉందని, రక్షించాలంటూ కుప్పం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రప్ప పోలీసుల రక్షణ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీవీ.శ్రీకాంత్ అనే వ్యక్తి ఎలాంటి డిగ్రీ లేకుండానే కర్ణాటక బార్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకున్నారని ఆరోపించారు. కుప్పం బార్ అసోసియేషన్ సభ్యత్వం కోరినపుడు అతనిపై తాము విచారణ జరిపామన్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న శ్రీకాంత్, తనపై దాడి చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని, దీనికి వీడియో సాక్ష్యాలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయమై కుప్పం డీఎస్పీ పార్థసారథికి ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య వివరణ ఇస్తూ బీవీ.శ్రీకాంత్ నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ బార్ అసోసియేషన్ లెటర్ హెడ్‌పై సంబంధిత సంస్థ అధ్యక్షుడు చంద్రప్ప తమకు పిర్యాదు చేసిన విషయం వాస్తవమేనన్నారు. ఫేక్ సర్టిఫికెట్‌తో శ్రీకాంత్ వకీలుగా కర్ణాటక బార్ అసోసియేషన్‌లో సభ్యత్వం పొందారన్న ఆరోపణ ఆ ఫిర్యాదులో ఉందన్నారు. తమకు నేరుగా కేసు ఫైల్ చేసేందుకు నిబంధనలు అంగీకరించవని, అందుకు కోర్టు అనుమతి కోసం రాశామని చెప్పారు.

ఉచిత కంటి ఆపరేషన్లకు 29 మంది ఎంపిక



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కుప్పం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సాయిమాతా సేవా ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో బెంగళూరు శారద కంటి ఆస్పత్రి వారిచే ఆదివారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. కుప్పం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరంలో 90 కంటి రోగులను పరీక్షించారు. వీరిలో 29 మందిని ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేశామని ట్రస్టు అధ్యక్షుడు జగదీశ్‌బాబు తెలిపారు. ఎంపిక చేసిన వారికి బెంగళూరు శారద కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్య సిబ్బంది బాబు, విజయ, కాంచన పాల్గొన్నారు.

మూతపడిన నీటిశుద్ధి కేంద్రం



సోమలలో మూతపడ్డ ఆర్వో ప్లాంటు

సోమల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సోమల పోలీస్‌స్టేషన్ ఆవరణలోని ఆర్వో ప్లాంటు గత కొద్ది రోజులుగా మూతపడింది. మరమ్మతులు చేపట్టక పోవడంతో బస్టాండ్ ప్రాంత ప్రజలు, కళాశాల విద్యార్థులు, పలు వీధుల్లోని ప్రజలు శుద్ధినీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలోనే దిడ్డివారిపల్లె వద్ద ఉన్న ఆర్వో ప్లాంటు వద్దకు వాహనాల్లో వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. మరి కొందరు ప్రైవేటు ప్లాంటు వద్దకు వెళ్లి నగదు చెల్లించి శుద్ధి నీటిని తీసుకొస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ అధికారులు స్పందించి పోలీసుస్టేషన్ వద్ద ఆర్వో ప్లాంటుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

అన్నదానానికి రూ.25 వేల విరాళం



రూ.25 వేలు విరాళం అందిస్తున్న బెంగళూరుకు చెందిన దాతలు

చౌడేపల్లె, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ ఆదివారం భక్తుల గంగమ్మ తల్లి నామస్మరణతో మార్మోగింది. భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొన్నారు. అన్నదానం కోసం బెంగళూరుకు చెందిన వెంకటేశ్వర్లు, అరుణ దంపతులు రూ.25 వేలు విరాళం అందించారు. ఆలయ ఈవో ఏకాంబరం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎగువపల్లెలో పాలేటమ్మ ఊరేగింపు

సోమల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం ఎగువపల్లెలో ఆదివారం పాలేటమ్మవారి ఉత్సవమూర్తిని ఘనంగా ఊరేగించారు. నెల్లిమంద పాలేటమ్మవారి ఆలయంలో ధర్మకర్త నరసింహులు భక్తులతో కలిసి అభిషేక పూజలు చేయించారు. అనంతరం జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఆగస్టు 3, 4 తేదీలలో జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సదుం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం



సుబ్రహ్మణ్యం, సహదేవయ్య

సదుం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సదుం లయన్స్ క్లబ్ (మణికంఠ) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లయన్ సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా సహదేవయ్య, కోశాధికారిగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా ప్రేమ్ కుమార్‌రెడ్డి, రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

70 మందికి ఉచిత కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

గంగవరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక మదనపల్లె రోడ్డులోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 70 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు జయశంకర్ తెలిపారు. ఆదివారం కుప్పం పీఈఎస్ ఆస్పత్రి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 70 మందికి ఉచిత కంటిపరీక్షలు నిర్వహించగా. 25 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. కార్యక్రమంలో పీఈఎస్ వైద్యులు నారాయణ, ప్రణీత, దాత పత్తి శ్రీనాద్, క్లబ్ సెక్రటరీ మహమ్మద్, పలమనేరు బాలాజీ, చంద్రయ్య శెట్టి, శ్రీరాములు శెట్టి, చంద్రమౌళి, పెగలెంది, రమేష్‌బాబు పాల్గొన్నారు.

గ్రామ దేవతపై నిర్లక్ష్యం



చీకట్లో దర్శనమిస్తున్న గ్రామదేవత మారెమ్మ ఆలయం

పలమనేరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): పలమనేరు నడిబొడ్డులోని గ్రామదేవత మారెమ్మ ఆలయంలో ఆదివారం రాత్రి 7 గంటలైనా ఆలయం తలుపులు వేయడమే కాకుండా కనీసం గ్రామదేవతకు దీపారాధన లేదు. ఆలయంలోపల విద్యుత్తు దీపాలు వేయలేదు. ఆలయంలో ఇలా దీపాలు వెలిగించక పోవడంతో చీకట్లో అమ్మవారి ఆలయం ఉండటం పట్టణానికి అరిష్టమని స్థానికులు వాపోతున్నారు. ఆలయాన్ని అంధకారంలో ఉంచడంపై స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దశాబ్దాలుగా గ్రామదేవతగా పేరున్న ఈ ఆలయానికి ప్రైవేటు వ్యక్తులే ఇప్పటికీ ఆలయ ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా ఎండోమెంట్ అధికారులు స్పందించి వేలాది రూపాయల ఆదాయం ఉన్న ఈ ఆలయాన్ని స్వాధీనం చేసుకొని ఆలయ ప్రతిష్ఠను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. ఆలయ అర్చకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

గంధమనేని సేవలు చిరస్మరణీయం

నింద్ర, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు, స్వర్గీయ గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఒరూరుపేటలో గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ ప్రథమ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి రమేష్ చంద్రప్రసాద్ కృషి చేశారని, రెండుసార్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా, ఎస్వీ షుగర్ చైర్మన్‌గా పని చేశారని అన్నారు. ఆయన కోరిక మేరకు కుమారుడు గంధమనేని రాజేష్ ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించడం హర్షణీయన్నారు. అనంతరం రమేష్ చంద్రప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు.

అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుందాం

- పుంగనూరు సీఐ సుబ్బరాయుడు
- వసతి గృహ పిల్లలకు దుస్తుల పంపిణీ



అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ట్రస్టు ప్రతినిధులు



ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సీఐ సుబ్బరాయుడు

పుంగనూరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): భారత రాష్ట్రపతిగా, నాలుగు దశాబ్దాలుగా శాస్త్రవేత్తగా అనేక సేవలందించిన భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పుంగనూరు సీఐ సుబ్బరాయుడు అన్నారు. ఆదివారం స్థానిక మినీబైపాస్ రోడ్డులోని కలాం సర్కిల్‌లో ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ అండ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తమిళనాడులోని రామేశ్వరంలో పేద కుటుంబంలో జన్మించిన కలాం పట్టుదలతో చదివి శాస్త్రవేత్త, సైన్స్ అడ్మినిస్ట్రేటర్, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో పనిచేసి ఎన్నో విజయాలు సాధించారని కొనియాడారు. 2015 జూలై 27న విద్యార్థులకు జీవించదగిన గ్రహం భూమిని సృష్టించడం అనే అంశంపై ఉపన్యాసమిస్తూ మృతి చెందారన్నారు. అబ్దుల్ కలాం ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ట్రస్టు చైర్మన్ అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ నిస్వార్థంగా దేశం కోసం సేవలు అందించిన అబ్దుల్ కలాం ప్రజల హృదయాల్లో ఉన్నారన్నారు. ఎస్ఐ రమేశ్ మాట్లాడుతూ కలాం ట్రస్టు అనేక సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పనిచేయడం అభినందనీయమన్నారు. అనంతరం ట్రస్టు చైర్మన్ డాక్టర్ పి.అయూబ్‌ఖాన్ ఉచితంగా స్థానిక ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌లో ఉన్న 40 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు రాయల్‌కుమార్, నరసింహులు, కృపాకర్, టీపీఎస్ నాగరాజ, అమరనారాయణ, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

- **పలమనేరు:** దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆదివారం పలమనేరులో వైసీపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణాలు అందిస్తాం

- సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్



సింగిల్ విండో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శివశంకర్

సోమల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ప్రతి రైతుకు అర్హతను బట్టి రుణాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని సోమల సింగిల్ విండో అధ్యక్షుడు పి.శివశంకర్ తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించడంతో ప్రజాప్రతినిధులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా- అవినీతికి తావులేకుండా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో రెడ్డెప్ప, టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఉమాపతి నాయుడు, పీఎం మల్లికార్జున, రమేశ్‌నాయుడు, జనార్దన్, మహేంద్రబాబు, అష్రఫ్ అలీ, షేక్ అమానుల్లా, సారథి, పి. శ్రీనివాసులు, బాబురావ్, భాగ్యమ్మ, మాధవి, సదాశివయ్య, చాణుక్య, మణి యాదవ్, సుబ్బరాయులు, విశ్వనాథం, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సుపరిపాలనతో సుభిక్షం

సోమల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): అందరికీ మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు. ఆదివారం నంజంపేట పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలు అందించి చంద్రబాబు నాయకత్వాన్ని ప్రతిఒక్కరూ బలపరచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రమేశ్ నాయుడు, అష్రఫ్ అలీ, రమణయ్య, నాగరాజ, రామకృష్ణ పాల్గొన్నారు.

విజ్ఞానశాస్త్రాన్ని ఆసక్తిగా బోధించాలి



లైట్ ద రైట్ వే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు

గంగవరం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): విజ్ఞాన శాస్త్రాన్ని అర్థమయ్యేలా ఆసక్తిగా బోధించినప్పుడే విద్యార్థులు అర్థం చేసుకోగలుగుతారని పలమనేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బాబు అన్నారు. ఆదివారం గంగవరం సాయినగర్‌లోని కళామందిరంలో జె.టి.డి ఆధ్వర్యంలో ముద్రించిన టీచింగ్ లైట్ ద రైట్ వే అనే పుస్తకాన్ని అధికారులు, కళామందిరం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తక రచయిత మణి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో రూపొందించారని.. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే మాతృభాషతో పాటు గణితంపై పట్టు సాధించాలన్నారు. అనంతరం పుస్తక రచయిత మణిని పూలమాలలతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈవోలు వేణుగోపాల్ రెడ్డి, బాలసుందరంతో పాటు ధనంజయ, ఉమామహేశ్వరరెడ్డి, వెంకటనరసయ్య, ప్రభాకర్, గౌతమి, శ్రీపురం సీతారామయ్య, తులసీనాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే ఆయుధం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సుబ్బరాయుడు

పుంగనూరు రూరల్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఆత్మరక్షణకు కరాటే ఆయుధంగా ఉపయోగపడుతుందని పుంగనూరు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక కొత్తఇండ్లలో మహేష్ మార్షల్ ఆర్ట్ అకాడమిని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పుంగనూరులో చాలా మంది చిన్నారులు కరాటేలో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను కరాటే, క్రీడలపై (సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శరణ్‌కుమార్‌రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు నానబాల గణేశ్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో స్నేహితుడిపై దాడి

పుంగనూరు రూరల్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు స్నేహితులు ఆటోలో వెళ్లి మద్యం తాగిన మత్తులో జరిగిన గొడవతో ఒకరి గొంతు వద్ద కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటన ఆదివారం పుంగనూరులో జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలు.. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో కొత్తపేటకు చెందిన మునెప్ప కుమారుడు వెంకటేశ్ (37) చెప్పులు కుడుతూ జీవనం సాగిస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ నరసింహులు, వెంకటేశ్ ఇద్దరూ స్నేహితులు కావడంతో ఆదివారం ఇద్దరూ ఆటోలో వెళ్లి కొత్తపేట సమీపంలో మద్యం తాగారు. తన గొంతుపై నరసింహులు కత్తితో దాడి చేసి గాయపరిచాడని బాధితుడు తెలిపాడు. ఆస్పత్రిలో చికిత్సలు పొందాడు.

మునీశ్వరుడికి విశేష అలంకరణలు



మునీశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

పలమనేరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): పలమనేరులోని గోరీ తోట సమీపంలోగాండ్ల కులస్థులు తమిళ ఆడినెల సందర్భంగా ఆదివారం సాయంత్రం మునీశ్వరుడి ప్రతిమను ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో గాండ్ల కులస్థులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా బౌద్ధ సంక్షేమ సంఘ వార్షికోత్సవం



సన్మానం అందుకున్న ఉద్యోగులు

పుంగనూరు రూరల్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం ఘనంగా బౌద్ధ సంక్షేమ సంఘ నాలుగో వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దాసరి చెన్నకేశవులు, అశోక్, శ్రీనివాసులు మాట్లాడుతూ బౌద్ధసంక్షేమసంఘ పటిష్ఠతకు బహుజనులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎంపీ ఎన్.రెడ్డెప్ప, శుభారాం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులు, టీచర్లు రమేశ్‌బాబుయాదవ్, టి.గోపాల్, ఎన్.సుమిత్ర, సుమల, స్వరూప, ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు జయచంద్ర, జి.వెంకటరమణ, ఉపేంద్రబాబులను ఘనంగా పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అంజప్ప, బాలసుబ్రహ్మణ్యం, సుమిత్రారమణ, శ్రీనివాసులు, జేవీ నాగరాజ, శేషాద్రి, ప్రేమ్‌కుమార్, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

గుంటలో పడి బాలుడి మృతి

పుంగనూరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఇంటిపక్కనే ఉన్న గుంటలో పడి పదేళ్ల బాలుడు మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి పుంగనూరు మండలంలో జరిగింది. మండలంలోని రాజులూరుకు చెందిన గోపాలరాజు కుమారుడు ధీరజ్ కుమార్ (10) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు గుంటలో పడి మృతిచెందాడు. బిడ్డ మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

శిథిలావస్థలో ప్రభుత్వాస్పత్రి భవనం

- భవనంపై ఏపుగా పెరిగిన రావిచెట్టు
- ప్రమాదకరంగా ఉన్న గోడలు



ప్రభుత్వాస్పత్రి భవనంపై ఏపుగా పెరిగిన రావి చెట్టు



ఆస్పత్రి భవనం లోపల గోడల్ని చీల్చుకొని వచ్చిన రావి చెట్టు వేర్లు

చౌడేపల్లె, జూలై 27 (ఆంధ్రజ్యోతి): చౌడేపల్లె ప్రభుత్వాస్పత్రి భవనం శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా మారింది. మండల కేంద్రమైన చౌడేపల్లె ప్రభుత్వాస్పత్రిలో రోజూ వందల మంది రోగులు వస్తుంటారు. ఆస్పత్రిలో 24 గంటలూ వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారు. ఆస్పత్రి ఉత్తరం వైపు ఉన్న భవనానికి గత ఏడాది మరమ్మతులు చేశారు. అలాగే దక్షిణం వైపు ఉన్న భవనంలో 3 గదుల్లో ఆస్పత్రి సిబ్బంది, 108 సిబ్బంది, హోమియో వైద్య సేవలు అందిస్తున్నారు. దక్షిణం వైపు ఉన్న భవనంపై రావి చెట్టు ఏపుగా పెరిగి భవనం శిథిలావస్థకు చేరుకొంది. గోడను చీల్చుకొని భవనం లోపులకు రావి చెట్టు వేర్లు వచ్చాయి. చెట్టు పెద్దదిగా పెరగటంతో, వేర్లు ఆస్పత్రి భవనం గదుల్లోకి రావడంతో భవనం ఎప్పుడు కూలుతుందో అని సిబ్బంది భయపడుతున్నారు. రావి చెట్టు వేర్లు బలంగా పెరగడంతో గోడల్లో పెద్ద పగుళ్లు ఏర్పడి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఉన్నతాధికారులు స్పందించి భవనంపై ఏపుగా పెరిగిన రావి చెట్టును తొలగించి భవనానికి మరమ్మతులు చేయాల్సి ఉంది. అలాగే ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న క్వార్టర్స్ తొలగించి నూతనంగా నిర్మాణాలు చేపడితే ఆస్పత్రి సిబ్బంది ప్రాంగణంలోనే అందుబాటులో ఉంటూ రోగులకు సేవలందించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి సుడిగాలి పర్యటన



త్యాగరాజు నాయుడి నివాసంలో మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి

శ్రీరంగరాజపురం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఎస్‌ఆర్‌పురం మండలం కటికపల్లి గ్రామ పంచాయతీ పిల్లిగుండ్లపల్లె గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు త్యాగరాజు నాయుడి నివాసంలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు హాజరయ్యారు. అక్కడ కాసేపు పార్టీ శ్రేణులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కిశోర్ బాబు, సిద్దయ్యశెట్టి, రవి తదితరులు పాల్గొన్నారు.

మాతమ్మ కుంభాభిషేకంలో ఎమ్మెల్యే



ప్రత్యేకాలంకరణలో మాతమ్మ

విజయపురం, జూలై 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని కళింబాకం ఆదిఆంధ్రవాడలో ఆదివారం నిర్వహించిన మాతమ్మ ఆలయ కుంభాభిషేకంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. మాతమ్మకు ఆయన పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి మాతమ్మను ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి చినబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, నాయకులు మనోజ్, గుణశేఖర్‌రెడ్డి, రోశినాయుడు, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గంగాకాలనీలో పోలీసుల కార్డన్‌సెర్చ్



గంగాకాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న సీఐ నెట్టికంఠయ్య

చిత్తూరు అర్బన్, జూలై 27(ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగర పరిధిలోని గంగా కాలనీ, యాదవ కాలనీల్లో రెండవ పట్టణ పోలీసులు ఆదివారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సీఐ నెట్టికంఠయ్య, సిబ్బంది కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆటోలు, ద్విచక్రవాహనాలకు సరైన పత్రాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. సరైన పత్రాల్లేని 14 ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను సీజ్ చేశామని సీఐ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గంజాయి, అక్రమ మద్యం విక్రయాలపై నిఘాతో పాటు బైక్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులతో ఆలయ సిబ్బంది

నగరి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీ పరిధిలోని టీఆర్‌కండ్రిగలోని నేత్రప్రదాయని దేశమ్మ ఆలయంలో ఆదివారం ఆడి మాసోత్సవాలను పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరించాయి. స్థానికంగాను, తమిళనాడు నుంచి వచ్చిన మహిళా భక్తులు అమ్మవారికి పొంగళ్లు పెట్టి, నైవేద్యం సమర్పించారు. భక్తులు అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు. భరతనాట్యం చేసిన నెల్లూరు నాట్య కళామండలికి చెందిన బృందాన్ని ఆలయ ఏఈవో వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు మదన్‌కుమార్, అర్చకులు నీలకంఠం ప్రశంసించారు.

టీడీపీ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ భగవతి, టీడీపీ నాయకులు

యాదమరి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి, సర్పంచ్ పత్తిపాటి భగవతి పేర్కొన్నారు. ఆదివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఓటివారిపల్లె గ్రామ పంచాయతీ మంగళపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధిపై కరపత్రాలను అందించి వివరించారు. ఇంకా ఏమైనా అభివృద్ధి పనులు అవసరముంటే వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు హరిప్రసాద్ చౌదరి, ప్రధాన కార్యదర్శి తులసీరామ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణులకు ప్రత్యేక పూజలు

గంగాధరనెల్లూరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేపంజేరిలో లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఆదివారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్‌కు చెందిన భాగవతారిణి రెడ్డెమ్మ హరికథాకాలక్షేపం చేయగా, అన్నమయ్య కీర్తనలు, వెంకటేశ్వరస్వామి భక్తిగీతాలను ఆలపించారు. ఆలయ మేనేజర్ నల్లా వెంకటేశులురెడ్డి, అర్చకులు విష్ణుస్వామి, గోవిందస్వామి, ద్వివేది, గౌరీష్, మురళీస్వామి పాల్గొన్నారు. కాగా వేపంజేరి ఆలయంలో సోమవారం ఆవణిఆటంలో భాగంగా మూలవిరాట్‌లో అండాల్ అమ్మవారికి, మంగళవారం నాగపంచమి సందర్భంగా ఆలయకోనేటి వద్దగల నాగదేవతలకు విశేషపూజలు నిర్వహించనున్నట్లు మేనేజర్ తెలిపారు.

IN THE COURT OF THE ADDL., CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR
I.P.NO. 13 OF 2019
Between:
C.Munaswamy ...Petitioner
And:
Reddamma and others..Respondents
To
NOTICE TO 12TH RESPONDENT
R12. Nirmalamma,
W/o not known,
residing at D.No.2-634,
Santhi Nagar Colony,
Chittoor city and District.
It is hereby brought to your notice that the above named petitioner filed above petition. The petition is posted for your appearance of 05-08-2025, so that you are hereby ordered to appear before the Court on 05-08-2025 at about 10.30 A.M. either in person or through pleader and answer the said petition, failing which the matter will be heard and determined in your absence.
(B.O)
Sd/-C.K.RAGHU
Advocate for Petitiner

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు

గుడిపాల, జూలై 27(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన వారు జైలు పాలవుతారని ఎస్‌ఐ రామ్మోహన్ అన్నారు. ఆదివారం పశుమంద, కమ్మతిమ్మాపల్లె, బొమ్మసముద్రం తదితర ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సేవించే వారిపై నిఘా పెట్టారు. ఈ సందర్భంగా పశుమంద ఫ్లైఓవర్ వద్ద మద్యం తాగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కిక్ ఎక్కువై...
కాలువలో పడిన మందుబాబు



మద్యం మత్తులో కాలువలో పడిఉన్న యువకుడు

చిత్తూరు సిటీ, జూలై 27 (ఆంధ్రజ్యోతి): కిక్ ఎక్కువై... మందుబాబు కాలువలో పడ్డాడు. ఆదివారం సాయంత్రం స్థానిక మామిడికాయల మండీ సమీపంలోని పెద్దకాలువలో బిహార్‌కు చెందిన యువకుడు ఫూటుగా మద్యంతాగి కాలువలో పడిపోయాడు. కాలువ లోతుగా ఉండడంతో ఎవరికీ కనిపించలేదు. చాలాసేపు కాలువలోనే ఉండిపోయాడు. ఒక ద్విచక్ర వాహనదారుడు గమనించి, స్థానికుల సహాయంతో ఆ యువకుడిని కాలువ నుంచి బయటికి తీశారు. అదృష్టవశాత్తు కాలువలో నీరు తక్కువగా ఉండటంతో యువకుడికి ప్రాణాపాయం తప్పింది.

మద్యం స్వాధీనం - మహిళ అరెస్టు

బంగారుపాళ్యం, జూలై 27(ఆంధ్రజ్యోతి): అక్రమంగా బెల్టుషాప్ నిర్వహిస్తున్న ఓ మహిళను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని వేపనపల్లెకి చెందిన శ్యామల అక్రమంగా బెల్టుషాప్ నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఆమె వద్ద నుంచి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

గుడిపాలలో ఒకరి అరెస్టు

గుడిపాల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): మండలంలో బెల్టు షాపు నడుపుతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు వెస్టు సీఐ శ్రీధర్ నాయుడు, ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ మండలంలోని పిళ్లారికుప్పం గ్రామానికి చెందిన వెంకటేష్ బెల్టుషాపు నిర్వహిస్తున్నాడని అందిన సమాచారం మేరకు దుకాణాన్ని తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీలో 45 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, అతడిని అరెస్టు చేసినట్లు తెలియజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు చెప్పారు.

టీడీపీ నేతకు పలువురి నివాళి



నివాళులర్పిస్తున్న సీఆర్‌రాజన్, నాయకులు

వెదురుకుప్పం, జూలై 27(ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం మండలం గొడుగుచింతకు చెందిన టీడీపీ నాయకుడు పైడి భాస్కర్ నాయుడు ఇటీవల మరణించారు. ఆదివారం కర్మక్రియలు జరగడంతో అక్కడికి తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సీఆర్‌రాజన్, నాయకులు చేరుకుని భాస్కర్ నాయుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. క్లస్టర్ ఇన్‌చార్జి పి.మోహన్‌మురళి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మునిచంద్రారెడ్డి, నాయకులు గాలి బాబు నాయుడు, వెంకటాద్రి నాయుడు, చొక్కా మహేష్, మనోహర్ నాయుడు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

చిత్తూరు కల్చరల్, జూలై 27(ఆంధ్రజ్యోతి): రాములగుడి వీధిలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఆదివారం చిత్తూరు జైన్ సంఘం ఆధ్వర్యంలో తిరుపతి అరవింద నేత్ర వైద్యశాల డాక్టర్లచే కంటి రోగులకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. 170 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 85 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయగా, వారికి చిత్తూరు జైన్ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు సుభాష్‌జైన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రేమ్‌చంద్, సాగర్, ప్రవీణ్, లలిత్, కమలేష్, ఎవంత్, విశాల్, ఆనంద్,జితిన్, అవిత్ జైన్లతో పాటు రాజేష్ చౌదరి, జ్యోతి పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

చిత్తూరు కల్చరల్, జూలై 27(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రోజులో ఒక్కసారి యోగాసనాలు చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని ప్రముఖ యోగా గురువు నరేంద్రకుమార్ అన్నారు. ఆదివారం సంతపేట పీఎన్‌సీ నగరపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సిద్ధి సమాధి యోగా తరగతులను ప్రారంభించారు. శిక్షణా కార్యక్రమంలో తొలి రోజు 60 మంది శిక్షకులు పాల్గొన్నారు. ఈశిక్షణా తరగతులు 14 రోజులపాటు ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి నిర్వహిస్తున్నామని, నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు నగరపాలక కార్యాలయంలో 'పీజీఆర్‌ఎస్'

చిత్తూరు అర్బన్, జూలై 27(ఆంధ్రజ్యోతి): నగరపాలక కార్యాలయంలో సోమవారం పీజీఆర్‌ఎస్ కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ నరసింహ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. బాధిత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బంగారుపాళ్యం, జూలై 27(ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ దేవీ ప్రసన్న తెలిపారు. సాంకేతిక సమస్యలను సరిచేయనున్న నేపథ్యంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు బంగారుపాళ్యం మండల కేంద్రం, చంద్రశేఖరపురం, బొమ్మాయిపల్లె, నలగాంపల్లె సన్‌గోల్డ్ ఫీడర్లలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. వినియోగదారులు, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.







కనుమరుగు కానున్న నగరి కొండచుట్టు మండపం - కీళపట్టు ఆంజనేయస్వామి విగ్రహం, ఆలయం - వీకేఆర్‌పురం ఓవర్‌హెడ్ ట్యాంకు

జాతీయ రహదారి వెడల్పుతో కనుమరుగు కానున్న
ఆలయాలు, పురాతన కట్టడాలు

నగరి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి 205లో చెన్నై సెక్షన్ పరిధిలోని 716-71 మధ్య తిరుపతి - తిరువళ్లూరు రోడ్డును వెడల్పు చేయడంతో 5 ఆలయాలు, 4 మండపాలు, 3 శిలావిగ్రహాలు, ఒక ఆలయ ప్రవేశ ఆర్చి, రెండు పాఠశాలలు, ఓవర్‌హెడ్ ట్యాంకు కనుమరుగు కానున్నాయి. వీటిలో కొన్ని ఆలయాలు, మండపాలను పూర్తిగా తొలగించనున్నారు. మరికొన్ని పాక్షికంగా తొలగనున్నాయి. ఈ విషయమై ఈనెల 19వ తేదీన నగరి ఆర్డీవో కార్యాలయంలో అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

సాళువరాజులచే నిర్మించిన మండపాలు

తిరుత్తణి నుంచి నగరి పట్టణం మీదుగా తిరుమలకు చేరుకునే రహదారిలో గల మండపాలు సాళువరాజుల కాలంలో నిర్మించబడ్డాయి. కార్వేటినగరం జమీందారుల కాలంలో పరిరక్షించబడ్డాయి. 600 యేళ్ల చరిత్ర ఉన్న ఈ మండపాలు అప్పట్లో తిరుమలకు నడిచివెళ్లే బాటసారులు సేదతీరేందుకు ఉపయోగపడేవి. కొన్ని మండపాలలో వంట చేసుకునే సౌకర్యం కూడా ఉండేది. నగరిలోని మండపం కొండచుట్టు మండపంగా పేరుగాంచింది.ప్రతి సంక్రాంతికి సుమారు 14 గ్రామాల దేవతల సందింపు జరుగుతుంది.

దొంగ నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయం

దారిదోపిడీకి పాల్పడే ఒక దొంగకు కనువిప్పు కలిగి అతడి ద్వారా నిర్మించినదే కీళపట్టు ఆంజనేయస్వామి ఆలయం. తప్పు చేసినా మార్పు వస్తే ఆలయాలు నిర్మించవచ్చని చెప్పేందుకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ ఆలయం కూడా రహదారి వెడల్పులో తొలగించే జాబితాలో ఉంది. వీకేఆర్ పురం వద్ద ఓంశక్తి ఆలయం, నెత్తంకండ్రిగలో కరిమారియమ్మ, భగవతియమ్మ ఆలయాలు, టీఆర్‌కండ్రిగ, నగరి మండపం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం, నగరి బైపాస్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహం, నాగలాపురం రోడ్డు వద్ద బైపాస్‌లో నిర్మించిన దేశమ్మ ఆలయ ఆర్చి, వీకేఆర్‌పురంలో తాగునీటి ట్యాంకు, పాఠశాల భవనాలు, నెత్తంకండ్రిగలో పాఠశాల భవనాలు జాతీయ రహదారి వెడల్పులో కనుమరుగు కానున్నాయి.

బలిజలంతా సంఘటితంగా పోరాడదాం...
రిజర్వేషన్లు సాధించుకుందాం

- ఆర్పీఎఫ్ వ్యవస్థాపకులు రెడ్డిశేఖర్ రాయల్



ఐక్యతను ప్రదర్శిస్తున్న ఆర్పీఎఫ్ వ్యవస్థాపకులు రెడ్డిశేఖర్ రాయల్, బలిజ సంఘాల నాయకులు

వెదురుకుప్పం, జూలై 27(ఆంధ్రజ్యోతి): బలిజ కులస్తులంతా సంఘటితంగా పోరాడి రిజర్వేషన్లు సాధించుకుందామని, భావితరాల వారికి అండగా నిలుద్దామని రాయల్ పీపుల్స్ ఫ్రంట్(ఆర్పీఎఫ్) వ్యవస్థాపకులు రెడ్డిశేఖర్ రాయల్ పిలుపునిచ్చారు. ఆదివారం వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లంలో ఆర్పీఎఫ్ మండల అధ్యక్షుడు తీర్థం భాస్కర్ రాయల్ అధ్యక్షతన బలిజ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డిశేఖర్ రాయల్ మాట్లాడుతూ బలిజ కులస్తుల సమ్మేళనం ఇది ఆరంభం మాత్రమేనని, గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో మరింత ముందుకు దూసుకెళ్తోందన్నారు. త్వరలో బలిజ గర్జన కార్యక్రమం కూడా భారీ స్థాయిలో జరగనుందని గుర్తు చేశారు. ప్రభుత్వంలో కీలక పాత్రను పోషిస్తూ డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కల్యాణ్ ఉండటం బలిజ కులస్తులకు గర్వకారణమన్నారు. తిరుమలలో శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించే విధంగా ఉద్యమాలు చేపడుతున్నామని తెలిపారు. జూలై 31న చంద్రగిరి నుంచి అలిపిరి వరకు పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమ్మేళనంలో కాపు సేన నియోజకవర్గ అధ్యక్షుడు కొప్పేటి ప్రసాద్ రాయల్, బలిజ సంఘ నాయకులు పి.గోపిరాయల్, శ్రీరామ్ గోపి రాయల్, కుమార్‌రాయల్, ప్రసాద్ రాయల్, షణ్ముగం రాయల్, దినేష్ రాయల్, దేవరాజులు రాయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డిశేఖర్ రాయల్‌ను కాపు సేన నాయకులు శాలువా కప్పి సన్మానించారు.

నగరి పీఏసీఎస్ సీఈవోకు సన్మానం



తులసిపిళ్లైని సన్మానిస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): నగరి పీఏసీఎస్ సీఈవో తులసిపిళ్లైని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తిరుపతిలోని తన స్వగృహంలో శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను సన్మానించడానికి నాబార్డు అవార్డు పొందిన నగరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో తులసిపిళ్లై ఆదివారం తిరుపతి వెళ్లగా, సీఈఓను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరి పీఏసీఎస్ పరిధిలోని రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని సూచించారు.బ్యాంకు అభివృద్ధికి తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాలాజీ, డైరెక్టర్ జవహర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కుమార్ నాయుడు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తి అవసరం



గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

చిత్తూరు క్రీడలు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి అవసరమని ఆంధ్రా చెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌ఆర్‌బీ ప్రసాద్ అన్నారు. ఆదివారం నగరంలోని మురకంబట్టులోని కార్స్ అండ్ కేఫ్ వద్ద చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 40 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఎస్ఆర్ ద్వారకా, మౌనిష్, సీబీ కుందనశ్రీ, లోహిత్ అక్షయ్ నాయక్‌లు వరుసగా మొదటి, రెండు, మూడు, నాలుగు బహుమతులు గెలుచుకున్నారు. ఎంగెస్ట్ ప్లేయర్లుగా ఎస్ఆర్ ఆర్యన్, అక్షర నిలిచారు. పోటీల్లో పాల్గొన్నవారందరికీ కార్స్ అండ్ కాఫీ కేఫ్ నిర్వాహకులు మషర్, యాస్మిన్‌లు బహుమతులు, మెమెంటోలు అందజేశారు.

కృష్ణమనాయుడికి ఘన సన్మానం



గంగాధరనెల్లూరు, జూలై 27 (ఆంధ్రజ్యోతి): పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగుంట్ల కృష్ణమనాయుడిని మండలంలోని పాతపాళ్యం పంచాయతీ మిట్టకొత్తూరులో ఆదివారం టీడీపీ మండల బీసీసెల్ మాజీ ప్రధానకార్యదర్శి, బెంగళూరుకు చెందిన కాంట్రాక్టర్ మురళియాదవ్ కర్ణాటక తరహాలో ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు నియాజ్ అలీ, అంజత్ అలీ, నరసింహులునాయుడు, అత్తేహర్ అలీ, కండ్రిగ శంకర్, వెంకటేష్ నాయుడు, దాసరపల్లె శంకర్ పాల్గొన్నారు.

క్వారీ వేస్ట్ రాళ్ల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



రోడ్డు పక్కనే ఉన్న క్వారీ వేస్ట్ రాళ్లు తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

శ్రీరంగరాజపురం, జూలై 27(ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్ పురం మండలం కటికపల్లె పంచాయతీ పిల్లిగుండ్లపల్లిలో రోడ్డు పక్కన పడేసిన క్వారీ వేస్ట్ రాళ్లను ఆదివారం తొలగించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన 'వైసీపీ నాయకుడి అరాచకం' అన్న వార్తకు స్పందించిన వైసీపీ నాయకుడు పి.సుబ్రమణ్యం నాయుడు అలియాస్ మొద్దు నాయుడు ఆ క్వారీ రాళ్లను ఎక్స్‌కవేటర్ తీసుకొచ్చి అక్కడ నుంచి తొలగించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



కరపత్రాలు పంచుతున్న బాలసుబ్రహ్మణ్యంరాజు

విజయపురం, జూలై 27(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మహారాజపురం, పన్నూరు ఆదిఆంధ్రవాడలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలిపే కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రాజశేఖర్‌రాజు, టీడీపీ నాయకులు కపిల్, బెంజిమన్, బాబు, బాలసుబ్రహ్మణ్యం నాయుడు, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీ బాత్ కార్యక్రమం

వెదురుకుప్పం, జూలై 27(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వెదురుకుప్పం మండలం తెల్లగుండ్లపల్లెలో ఆదివారం ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పాముల శేషాద్రికుమార్, నాయకులు సుధాకర్, నాగార్జున, మురగయ్య, ఢిల్లీ కలసి టీవీలో వీక్షించారు.

మాది చేతల ప్రభుత్వం: టీడీపీ

గుడిపాల, జూలై 27(ఆంధ్రజ్యోతి): మాది దోచుకునే ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వం అని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లిక్కర్ స్కాంలో అమాయకులైన ప్రజల రక్తాన్ని పిండి వేల కోట్ల రూపాయలను మాజీ సీఎం జగన్, వైసీపీ నాయకుల ఖాతాల్లో వేసుకున్నారని ఆరోపించారు. దాని ఫలితమే వైసీపీలో ఒక్కొక్కరుగా జైలు పాలవుతున్నారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతుంటే వైసీపీ నాయకులు చూసి ఓర్వలేక బురద చల్లే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకుపోతుందే తప్ప వెనకడుగు వేయదని ఆయన స్పష్టం చేశారు.

ఆలయాల్లో మొక్కలు నాటిన భక్తులు

నగరి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీసత్యసాయి బాబా సేవాసంస్థల అధ్యక్షులు మధుసూదన్ సూచన మేరకు ఆలయ ప్రాంగణాల్లో ప్రేమతరు మొక్కలను భక్తులు ఆదివారం నాటారు. నగరి మున్సిపాలిటీలోని ఓంశక్తి ఆలయంలో, శివాలయ ప్రాంగణంలో, నగరి మండలంలోని తడుకుపేట సత్యసాయి భజన మండలి ప్రాంగణంలోను రుద్రాక్ష, వేప, బాదం, కానుగ మొక్కలను నాటారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ సేవలు చిరస్మరణీయం

- మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి





గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు

నిండ్ర, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు, స్వర్గీయ గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఒరూరుపేటలో గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ ప్రథమ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి రమేష్ చంద్రప్రసాద్ కృషి చేశారని, రెండుసార్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా, ఎస్వీ షుగర్ చైర్మన్‌గా పని చేశారని అన్నారు. ఆయన కోరిక మేరకు కుమారుడు గంధమనేని రాజేష్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించడం హర్షణీయన్నారు. అనంతరం రమేష్ చంద్రప్రసాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, జిల్లా పార్టీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌సీవీ నాయుడు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మునికృష్ణయ్య, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, నేతలు పోతుగుంట విజయబాబు, చినబాబు, గంధమనేని రాజేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.